జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 12-1-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 217 పేజీలు: 4 వెల : రూ.7

* పండగ నేపథ్యంలో జిల్లాలో జోరుగా పేకాట * గుట్టుచప్పుడు కాకుండా శిబిరాల నిర్వహణ * అనుచరులను కాపలాగా ఉంచి పేకాడిస్తున్నారు
* పోలీసులు అటుగా రాకుండా పక్కాగా ఏర్పాట్లు * దాడులు చేస్తున్న టాస్క్‌ఫోర్సు
* సైలెంట్‌గా జనరల్ పోలీస్ * మొక్కుబడిగానే దాడులు

**శ్రీకాకుళం క్రైం, జనవరి 11 (వార్త):** సంక్రాంతి సందర్భంగా పల్లెలు కిటకిటలాడుతున్నాయి. ఉపాధి నిమిత్తం వలసబాట పట్టిన వారంతా స్వగ్రామాలకు తరలివస్తున్నారు. పండగ నాలుగు రోజులు ఫుల్ జోష్‌గా ఉంటారు. దీన్ని కొందరు పేకాట నిర్వాహకులు క్యాష్ చేసుకునేందుకు చూస్తున్నారు. సిండికేట్‌గా మారి ఎక్కడికక్కడ పేకాట శిబిరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. అనుచరులను కాపలాగా ఉంచి ఎవరికీ అనుమానం రాకుండా చూస్తున్నారు. కొత్తవారికి దరిదాపులకు సైతం రానీయడం లేదు. పలు పోలీస్‌స్టేషన్లలోని జనరల్ పోలీసులకు ముందస్తు సమాచారం వారే ఇస్తున్నారు. ఒకవేళ దాడులకు వస్తే ముందుగా సమాచారం వచ్చేలా మేనేజ్ చేస్తున్నారు. పోలీస్‌స్టేషన్లకు మామూళ్లు ఇస్తున్నామని, ఎవరూ దాడులు చేయరని.. పేకాట ఆడేవారికి నిర్వాహకులు అభయమిస్తూ మరీ రప్పించుకుంటున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కొందరు నిర్వాహకులు పేకాట శిబిరాలు ఏర్పాటు చేశారని సమాచారం. దీంతో జిల్లా కేంద్రం నుంచి పలువురు కార్లపై వెళ్లి ఈ మూడు రోజులు పాటు అక్కడే బస చేస్తారట. వారికి బిర్యాని, మందు, ముక్కతో పాటు సకల సదుపాయాలను నిర్వాహకులే చేస్తున్నారట. అయితే దానికి స్పెషల్ చార్జీలు వసూలు చేస్తున్నారని భోగట్టా.



# సైలెంట్‌గా.. పేకాట

## టాస్క్‌ఫోర్సుకు అందని సాయం..

జిల్లాలోని స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మాత్రం పేకాట శిబిరాలపై దాడులు చేస్తున్నారు. వీరు దాడులు చేసిన అనంతరం కేసులు కట్టడానికి మాత్రం జనరల్ పోలీసులు వస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ముందస్తు సమాచారం మేరకే సీక్రెట్‌గా వెళ్లి పేకాటరాయుళ్లను పట్టుకుంటున్నారు. అయితే పేకాట ఆడే స్థావరాలపై స్థానిక పోలీసులకు సమాచారం ఉన్నా.. పోలీస్‌స్టేషన్‌కు మామూళ్లు అందుతుండడంతో వారు చూసీచూడనట్టు వదిలేస్తున్నారని బహిరంగంగానే అందరూ అనుకుంటున్నారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తే మాత్రం దాడులు చేస్తూ కేసులు కడుతున్నారట.

## 8మంది పేకాటరాయుళ్ల అరెస్టు

గార మండలంలోని బలరాంపురం గ్రామ సమీపంలోని జీడిమామిడి తోటలో శనివారం పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ.12వేలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ జనార్ధన కేసు నమోదు చేశారు.

## పేకాట ఆడితే.. సమాచారమివ్వండి: ఎస్పీ

ఎవరైనా పేకాట, కోడి పందాలు, డొక్కు ఆట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి హెచ్చరించారు. వారికి సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. జూదం, కోడి పందాలు, బెట్టింగ్ వంటి కార్యకలాపాలు, నిర్వాహకులపై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సైలకు, స్పెషల్ బ్రాంచ్ సీఐ 6309990886, పోలీసు కంట్రోల్ రూమ్ డయల్ 100, పోలీసు వాట్సాప్ నెంబర్ 6309990933తో పాటు తనకు 6309990800 తెలియజేయాలన్నారు. వివరాలు తెలిపిన పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# పాడి అభివృద్ధికే.. గోకులాలు

* రైతుల సంక్షేమమే.. కూటమి ప్రభుత్వ ధ్యేయం
* త్వరలో రైతుల ఖాతాల్లో నగదు జమ
* రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు



**సంతబొమ్మాళి, జనవరి 11 (వార్త):** రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని, ఈపరిశ్రమలకు జీవం పోసేవి మినీ గోకులాలేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం రేగులపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం రూ.2.30 లక్షల నిధులతో నిర్మించిన మినీ గోకులంను మంత్రి అచ్చెన్నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఇచ్చిన డబ్బులతో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న డబ్బులు కూడా రైతుల ఖాతాల్లోకి త్వరలోనే అందజేస్తామన్నారు. పాఠశాలలు తెరిచే ముందే అమ్మకు వందనం డబ్బులు అందజేయడం జరుగుతుందన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకులు అన్నారు. ప్రతీ ఇంటికి త్రాగునీరు, మరుగుదొడ్లు అందించడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ సభ్యులు కింజరాపు హరి వర ప్రసాద్, పశు సంవర్ధక సంయుక్త సంచాలకులు మురళీధర్, రేగులపాడు గ్రామ సర్పంచ్ ప్రభాకర్, ఎంపీడీవో ఫణీంద్రరావు, ఏపీవో హరిప్రసాద్, మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# పీఎం ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, జనవరి 11(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని అగ్రశ్రేణి కంపెనీల్లో 12 నెలల పాటు పరిశ్రమల అనుభవం కల్పించనున్నామన్నారు. రూ.6 వేలు సింగిల్ గ్రాంట్, ప్రతి నెలా రూ.5 వేల చొప్పున ఒక సంవత్సరం పాటు అందజేస్తామన్నారు. పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్షా బీమా యోజన కింద బీమా సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఏపీఎస్ఎస్‌డీసీ కమాండ్ కంట్రోల్ నెంబర్లు 9988853335, 87126 55686, 8790118349, 95532 28843 సంప్రదించాలని తెలిపారు.

# మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

**-ఏ.ఐ.కె.ఎం.ఎస్, న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..ధర్నా**

**-మద్దతు తెలిపిన ఏ.ఎస్.పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబయోగి**



**మెళియాపుట్టి, జనవరి 11(వార్త):** మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు వంకల మాధవరావు డిమాండ్ చేశారు. అఖిలభారత రైతుకూలీ సంఘం, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం మెళియాపుట్టిలో భారీ ర్యాలీ, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన తర్వాత అత్యధిక గిరిజన జనాభా ఉన్న శ్రీకాకుళంకు ఐటీడీఏ లేకపోవడం బాధాకరమన్నారు. జిల్లాల విభజన సమయంలో ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోలేదని, ఇప్పుడున్న జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లోని 16 మండలాల్లో 5 సబ్ ప్లాన్ మండలాలు ఉన్నాయన్నారు. కానీ ఒక్క గ్రామం కూడా 5వ షెడ్యూల్‌లో లేకపోవడం విచారకరమన్నారు. తక్షణమే మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేసి, ఆదివాసీ గ్రామాలను 5 షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం చేస్తున్న ఆందోళనకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ వారు సంపూర్ణ మద్దతును ప్రకటించారన్నారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబయోగి మాట్లాడుతూ ఆదివాసీలకు రూల్ ఆఫ్ రోస్టర్ 6 శాతం ఉంటే అందులో కూడా దొంగ సర్టిఫికెట్లతో 4 శాతం గిరిజనేతరులు ఉద్యోగాలు చేస్తున్నారని, ఆదివాసీ సమస్యలపై ప్రశ్నించడానికి ఈ జిల్లాలో ఒక ఎస్టీ నియోజకవర్గం కూడా లేకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం మెళియాపుట్టి ఐటీడీఏ ఏర్పాటుకు భౌగోళికంగా అన్ని విధాలుగా బాగుంటుందన్నారు. గిరిజనేతర కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని రాజకీయ నాయకులు ఓట్ల కోసం అనేక తప్పుడు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి ప్రయత్నాలని అందరం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ప్రజలకు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్ పాపారావుకు వినతిపత్రాన్ని అందించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం నుంచి జంక్షన్ వరకు పలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఏఐఏఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మామిడి భీమారావు, ఇఫ్టూ జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, మెళియాపుట్టి జడ్పీటీసీ సభ్యులు గుడ ఎండయ్య, సర్పంచ్‌లు సవర వెంకటేష్, జమ్మయ్య, భాస్కరరావు, పాపారావు, గౌరేసు, జనార్దన, ఆదివాసీ సంక్షేమ పరిషత్ సభ్యులు గణేష్ శ్రీను, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి వినోద్, గిరిజన యువత, ఆదివాసీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమి పనులు త్వరితగతిన చేపట్టాలి

**-భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు**

**-అవసరాన్ని బట్టి నడక వంతెనలు**

**-ఎమ్మెల్యే శంకర్**



**శ్రీకాకుళం, జనవరి 11(వార్త):** రానున్న రథసప్తమి దృష్ట్యా పనులను త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అధికారులకు సూచించారు. అరసవల్లిలో అభివృద్ధి పనుల్లో భాగంగా తొలగించిన భవనాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం రథసప్తమిని రాష్ట్ర పండుగగా గుర్తించడం జిల్లా వాసుల అదృష్టమన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. క్యూలైన్లో వచ్చే భక్తులకు సాధారణ దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాలను పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అందుబాటులో తాగునీరు, ప్రసాదాలు ఉంచాలన్నారు.

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని తెలిపారు. ఆలయ పరిసరాలను పోలీసులతో కలిపి పరిశీలించి ఎమ్మెల్యే పలు సూచనలు, సలహాలు అందించారు. ఆయన వెంట ఆలయ ఈవో భద్రాద్రి, డీఎస్పీ వివేకానంద, సీఐ పైడపు నాయుడు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ప్రజా రంజక పాలన అందిస్తున్న ప్రభుత్వం



**వంగర, జనవరి 11(వార్త):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా రంజక, స్వచ్ఛమైన పాలన అందిస్తోందని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, రాజాం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మజ్జి గణపతి తెలిపారు. శనివారం ఆయన వంగరలో విలేఖరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రాధాన్య క్రమంలో నెరవేరుస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పాలనతో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి చిత్తశుద్ధితో నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, కాల్వలు తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రైతన్నలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారన్నారు. ధాన్యం రైతులకు 24 గంటలలోపే డబ్బులు వారి ఖాతాలో నేరుగా జమ చేస్తున్నారని తెలిపారు. జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించారన్నారు.

# స్వామి వివేకానంద ఆదర్శనీయుడు

**-ఆర్జీయూకేటీలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**

**ఎచ్చెర్ల, జనవరి 11(వార్త):** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శనివారం జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి.. డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ఉన్న యువ స్ఫూర్తి కెరటం స్వామి వివేకానంద అని కొనియాడారు. ఏవో ముని రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు వివేకానందుడు అన్నారు. డీన్ మోహన్‌కృష్ణ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు వివేకానందుడి బాటలో నడిచి భవిష్యత్ తరాలకు మార్గదర్శకం కావాలన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.వి. సింహాచలం,డా.బి.శ్రీధర్, డా.జి.ఈశ్వరరావు, టి.అసిరినాయుడు, సింధూజ, పద్మావతి అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.






# వైద్య శాఖ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

**శ్రీకాకుళం, జనవరి 11(వార్త):** తెలుగు నాడు వైద్య, ఆరోగ్య ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం నిమ్మాడలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస ఆచార్యులు, వెంకటలక్ష్మి, పైడి ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుకాపు సంఘ అధ్యక్షుడిగా యారబాటి



**ఎచ్చెర్ల, జనవరి 11(వార్త):** ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు సంక్షేమ సంఘానికి నిస్వార్థ సేవలందిస్తానని ఆ సంఘ ఎచ్చెర్ల మండల అధ్యక్షుడు యారబాటి శ్రీనివాసరావు అన్నారు. లావేటిపేట గ్రామా నికి చెందిన ఆయనకు నియామకపత్రాన్ని ఆ సంఘ జాతీయ అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సంఘానికి మంచి చేస్తూ, పేరు ప్రఖ్యా తులు పొందాలని ఆకాంక్షించారు.

# 13న ఎస్పీ గ్రీవెన్స్ రద్దు



**శ్రీకాకుళం, జనవరి 11(వార్త):** జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవా రం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(ఎస్పీ గ్రీవెన్స్)కార్యక్రమాన్ని ఈ నెల 13న రద్దు చేసినట్టు ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

# కేశపురంలో నేడు వాలీబాల్ పోటీలు

**మందస, జనవరి 11(వార్త):** స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని నారాయణపురం పంచాయతీ కేశపురం గ్రామంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని వివేకానంద సేవా సంఘం ప్రతినిధి మడియ రామకృష్ణ తెలిపారు. ఈ పోటీలతో పాటు ఆధ్యాత్మికత కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నిరాశ్రయులకు అన్న వితరణ

**శ్రీకాకుళం, జనవరి 11(వార్త):** స్థానిక గొంటి వీధిలో గల పట్టణ నిరాశ్రయుల భవనం నైట్ షెల్టర్‌లో సామాజిక కార్యకర్త చిన్నారి ట్వింకిల్ అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాన్న శివతేజ అడుగు జాడల్లో నడుస్తూ రేపటి తరానికి అండగా నిలుస్తానని తెలిపింది. సీనియర్ జర్నలిస్ట్ వసంత్ కుమార్ మాట్లాడుతూ తన తండ్రి కె. సీతారామమూర్తి వర్ధంతి సందర్భంగా పదిమంది ఆకలి తీర్చాలని అన్నప్రసాద వితరణ చేపట్టామన్నారు. చిన్నారి ట్వింకిల్ సామాజిక సేవలో తనవంతు పాత్ర పోషించటం హర్షణీయమన్నారు.నిరంతరం ఏదో ఒక సేవ చేస్తూ, అందరికీ ఆప్తుడుగా నిలుస్తున్న నంది ఉమా శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ని, ప్రతి నిత్యం నైట్ షెల్టర్ అభాగ్యులకు అండగా నిలవడం గొప్ప విషయమన్నారు. ఉమాశంకర్, శివతేజ సేవలు కొనసాగాలన్నారు. కార్యక్రమంలో త్రివర్ణ మంజుల, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ నంది ఉమాశంకర్, రెడ్ క్రాస్ ప్రతినిధి బి.జగదీశ్, దుర్గ, బొట్టా సాయి కుమార్, జాడ సాయి, ఉర్లం శివతేజ, పొడుగు చరణ్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పేకాట, కోడి పందాలు ఆడితే చర్యలు

**శ్రీకాకుళం, జనవరి 11(వార్త):** సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని, ఎవరైనా పేకాట, కోడి పందాలు, డొక్కు ఆట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన జారీ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా పేకాట,కోడిపందాలు నిర్వాహకులు ,అందుకు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. జూదం, కోడి పందాలు,బెట్టింగ్ వంటి కార్యకలాపాలు, నిర్వాహకులు పై నిఘా ఏర్పాటు చేశామని, అట్టి వారు పట్టుబడితే చర్యలు తప్పవన్నారు. కోడి కత్తులు తయారీ, విక్రయాలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడి పందాలు నిర్వహించిన వారిపై, పాల్గొన్నా వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవు. ఇట్టి సమాచారాన్ని సంబధిత పోలీస్ స్టేషన్ సీఐ,ఎస్సై లకు,శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా జిల్లా ఎస్పీ 6309990800, స్పెషల్ బ్రాంచ్ సిఐ 6309990886,పోలీసు కంట్రోల్ రూమ్ డయల్ 100,పోలీసు వాట్సాప్ నెంబర్ 6309990933 తెలపాలని, వివరాలను తెలిపిన వారి వివరాలును గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు.



## మంత్రి అచ్చెన్న కలిసిన డీఎంహెచ్‌వో

**శ్రీకాకుళం, జనవరి 11(వార్త):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారిని శనివారం నిమ్మాడ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.టి.వి. బాలమురళీకృష్ణ,పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రిని కలిసి పుష్పగుచ్చం అందించారు.

## డ్వాక్రాబజార్‌లో మందస మహిళలు




**మందస, జనవరి 11(వార్త):** సిక్కోలులో నిర్వహించిన డ్వాక్రాబజారు ముగింపు ఉత్సవాల్లో మందస మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మందస పాలకోవా, చిన్నబరంపురం మహిళలు తయారు చేసిన హస్తకళలు, కొయ్య బొమ్మలు ప్రత్యేక ఆకర్షణ కలిగి సందర్శకులను ఆకట్టుకున్నాయని వెలుగు ఐటీ డీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. సాంస్కృతిక కార్య క్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మందస మహిళా సంఘాలు, గ్రామ సంఘాల ప్రతినిధులతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, వీవోఏలు పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడిగా వెంకటరమణ



**పలాస, జనవరి 11 (వార్త) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులుగా పైల వెంకటరమణ ను నియమించినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వెలువడిన సమాచారాన్ని బట్టి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన. శ్రీకాకుళం జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడిగా ( పైల వెంకట్రావు/ చిట్టిబాబు ) అనే నాకు. జిల్లా పార్టీ ఎన్నుకోవడం. చాలా సంతోషం అన్నారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను పార్టీ నాకు అప్పచెప్పినందుకు ఒక న్యాయం చేస్తానని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు. ధర్మాన కృష్ణ దాసు, మాజీ మంత్రి డాక్టర్.సిదిరి అప్పలరాజు, జిల్లా నాయకులకు, పలాస నియోజకవర్గ నాయకులకు, పలాస మండల నాయకులకు. కార్యకర్తలకు. అభిమానులకు. మహిళా సోదరి మనులకు, బ్రాహ్మణతర్ల గ్రామ. పెద్దలందరికీ. పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజ్ఞ కళాశాలలో .. ఘనంగా సంక్రాంతి వేడుకలు

**పలాస, జనవరి 11 (వార్త):** పలాస కాశీ బుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల ప్రజ్ఞ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్టూడెంట్స్, అధ్యాపకులు భోగి మంటలు వేసి, ముగ్గుల పోటీలు, గాలిపటం ఎగురవేశారు. అనంతరం జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అడవైజర్ నారాయణరావు,ఖగేష్,ఈశ్వరవు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు కు సంక్రాంతి ,సంప్రదాయాలు, పూర్వీకులు ఎలా చేసేవరో అవగాహన కలిపించమని అన్నారు. అలాగే భోగి,సంక్రాంతి,కనుమ విశిష్టత కోసం తెలుసుకోవాలని అన్నరూ.అనంతరం విద్యార్థులు ఆట పాటలతో హంగామా చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సమీకృత కలెక్టరేట్ త్వరగా పూర్తి చేయండి

**- కలెక్టర్ స్వప్నిల్ దినకర్**

**శ్రీకాకుళం, జనవరి 11(వార్త):** సమీకృత కలెక్టర్ కార్యాలయ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన సముదాయాన్ని జిల్లా రెవిన్యూ అధికారి రహదారులు, భవనాలశాఖ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శనివారం నిర్మాణంలో ఉన్న భవనాన్ని ప్రతీ అంతస్థు పరిశీలించి ఇప్పటి వరకు నిర్వహించిన పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. నూతన కలెక్టరేట్ ఆవరణలో పార్కింగ్, సెక్యూరిటీ, ప్రహరీ గోడ నిర్మాణం తదితర పనులపై ఆర్ అండ్ బి ఎస్ఈ, కాంట్రాక్టు ప్రతినిధి ఆరా తీయగా సంబంధిత మ్యాప్ ను చూపించి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీ లేకుండా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, కలెక్టరేట్ ఏవో జి. సూర్యనారాయణ, కాంట్రాక్టు ప్రతినిధి ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# మత్స్యకారుల ఓట్లతోనే మూడుసార్లు గెలిచా..!

**-ఎమ్మెల్యే అశోక్**

**సోంపేట, జనవరి 11(వార్త):** ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు హ్యాట్రిక్ విజయం సాధించిన తన ఎదుగుదలకు మత్స్యకారులే కారణమని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్ అన్నారు. సోంపేట మండలం రామాయ్యపట్నం మత్స్యకార గ్రామంలో శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు భూమి పూజ ,ప్రారంభం చేసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మత్స్యకారులు ఓ పార్టీ నాయకుల్లా కాకుండా సొంత కుటుంబ సభ్యుల నన్ను ఆదరిస్తూ వస్తున్నారని మీకు ఎన్ని చేసిన రుణం తీర్చుకోలేనని, మీ ఆదరాభిమానాలు తనను ఈ స్థాయిలో నిలబెట్టాయని హర్షద్వానాల మధ్య ప్రకటించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం లో మత్స్యకారులు



మరింత అభివృద్ధికి ప్రభుత్వపరంగా కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు.మత్స్యకార గ్రామాలన్నీ పూర్తిస్థాయిలో తెలుగుదేశం పార్టీ హయాంలో అభివృద్ధి చెందాయని ,ఆ పరంపర కొనసాగిస్తూ మీ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని లక్ష్యంతో పని చేస్తున్నానని అన్నారు.మత్స్యకారుల ఇబ్బందులు ప్రత్యక్షంగా చూస్తున్న తనకు మీరు మరింతగా అభివృద్ధి చెందే విధంగా మత్స్యశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి అన్ని విధాలుగా సహాయ సహకార అందిస్తానని అన్నారు. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతంలో రోడ్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, నియోజకవర్గం సోంపేట మండలం ఎర్రముక్కాం నుంచి ఇచ్ఛాపురం మండలం డొంకూరు తీర ప్రాంతం గల లో ఉన్న అన్ని మత్యకారు గ్రామాల్లో పూర్తిస్థాయి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. అంతకుముందు రామయ్య పట్నం పాఠశాల రక్షణ గోడ , సామాజిక భవనం, బిఎస్ఎన్ఎల్ టవర్ ప్రారంభించారు .అనంతరం రామయ్య పట్నం గ్రామస్తులు ,మహిళలు ఎమ్మెల్యే అశోక్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ దాసరి రాజు, టిడిపి సీనియర్ నాయకులు జీకే నాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, మాజీ ఎంపీపీ చిత్రాడ ,శ్రీనివాస్ , టిడిపి మండల అధ్యక్షులు మద్దిల నాగేశ్వరరావు. మడ్డు రాజారావు, నిట్ట గోపాల్ , సాగూరు గురుమూర్తి, జనసేన రాష్ట్ర కార్యదర్శి బైపల్లి ఈశ్వరరావు తో పాటు గొల్లగండి ,గ్రామాలకు చెందిన మత్స్యకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పలాసలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పలాస, జనవరి 11 (వార్త):** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.

ఈ మేరకు శనివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు, 31 లో పాలు అభివృద్ధి ఆమె శంకుస్థాపన చేశారు. నాలుగో వార్డ్ లోని శాంతినగర్ కాలనీలో వాటర్ పైప్ లైన్ పనులకు, 30 వ వార్డులోని అట్కో కాలనీలో వాటర్ పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రము అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్ మీసాల సురేష్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పీరికట్లు విటల్, టిడిపి నాయకులు



లోడగల కామేశ్వరరావు, బడ్డ నాగరాజు, డొక్కరి శంకర్, సప్పు నవీన్, గురుటి సూర్యనారాయణ, కోరికల శంకర్,పలువురు పాల్గొన్నారు.

# తోలాపిలో పీఎం సూర్యఘర్ యోజనపై అవగాహన



**పొందూరు, జనవరి 11(వార్త):** ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని ఎంపిడిఓ మీసాల మన్మథ రావు అన్నారు. పొందూరు మండలం తో లాపి గ్రామంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి గ్రామస్తులకు ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీ తో ఇంటి పైన సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడం ద్వారా కరెంట్ బిల్లు ను తగ్గించుకోవచ్చునని సూచించారు. విద్యుత్ బిల్లుల మీద ఒక కిలో వాట్ 120 యూనిట్ల కు రూ. 1000 రూపాయలు వస్తుండగా సోలార్ ఏర్పాటు చేసిన తరువాత వచ్చే బిల్లు రూ. 338 మాత్రమే ఏడాదికి 8000 రూపాయల వరకు పొదుపు చేసుకోవచ్చునని సూచించారు. ఇంటి పై కప్పు పై కనీసం 10 చ.కి.మీ లేదా 100 చ. అ. స్థలంలో 1 కె డబల్యు.పి సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవచ్చునని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్ధన రావు , ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడండి

**పలాస, జనవరి 11 (వార్త):** ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శనివారం కాశీబుగ్గ బస్సు స్టాండ్ లోపల చిరు వ్యాపారులతో ఆమె మాట్లాడారు. బస్టాండ్‌లో చిరు దుకాణాలు ఎక్కువ అయ్యావని దీనివల్ల ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. దుకాణాలు బస్టాండ్‌లో ఏర్పాటు చేస్తే ప్రయాణికులు ఎలా కూర్చుంటారని ప్రశ్నించారు. ఆమె వెంట పలాస మున్సిపల్ కమిషనర్ నడిపాన రామారావు, టిడిపి నాయకులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్, టంకలా రవిశంకర్ గుప్తా, కె శంకర్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# వాకర్స్ గవర్నర్‌గా కొంక్యాన ప్రమాణస్వీకారం



**శ్రీకాకుళం టౌన్, జనవరి 11 (వార్త):** వాకర్స్ ఇంటర్నేషనల్-102 గవర్నర్‌గా కొంక్యాన మురళీధర్ ప్రమాణ స్వీకారం చేశారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి నూతన గవర్నర్ కొంక్యాన మురళీధర్‌తో పాటు క్యాబినెట్‌తో ప్రమాణ స్వీకారాన్ని జెడ్పి సమావేశ మందిరంలో చేయించారు. వాకర్స్ పూర్వ గవర్నర్ జామి నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభావతి మాట్లాడుతూ నడకతో ఆరోగ్యం సిద్ధిస్తుందని, సామాజిక సేవతో మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. రెండింటిని కలబోసి సమాజానికి అందించడమే వాకర్స్ ప్రధాన ఉద్దేశమన్నారు. 15 ఏళ్లుగా వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలో వివిధ హెూదాల్లో పనిచేయడమే కాకుండా నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే కొంక్యాన మురళీధర్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఐతం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు మాట్లాడుతూ మురళీధర్ నాలుగు దశాబ్దాలుగా అందిస్తున్న సామాజిక సేవతో నేడు వాకర్స్ గవర్నర్ స్థాయికి ఎదగడం ఆనందాన్నిఇస్తోందన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు డాక్టర్ నాగేశ్వరరావు, ఐ. గున్నేశ్వరరావు, కర్రోతు సత్యం, ఎస్.వి.ఎం. రాజు, డి. సూర్యనారాయణ మూర్తి, వి. సురేష్ బాబు, వి.సుబ్బరాజు తదితరులు మాట్లాడుతూ వాకర్స్ ఆరోగ్య సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతన గవర్నర్ కొంక్యాన మురళీధర్ మాట్లాడుతూ తాను చేపట్టే సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలన్నింటికీ కుటుంబంతో పాటు మిత్రులు, సన్నిహితులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. గవర్నర్‌గా పూర్తిస్థాయిలో లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొంక్యాన గోవిందరాజులు ట్రస్టు సభ్యులు కొంక్యాన రాధాకృష్ణ, కొన్న నరసింహమూర్తి, కె.గోవిందరావు, కొంక్యాన శివశంకర్, వాకర్స్ పూర్వ గవర్నర్లు కె.వి.రమణమూర్తి, గుడ్ల సత్యనారాయణ, ఇందిరాప్రసాద్, పి.జి. గుప్తా, సుగంధం సంజీవరావు, ఎస్.ఎస్.ఎస్.రాజు, తిరుపతిరావు, ఓంకారస్వామి, ఎస్.జోగినాయుడు, బి.వి. రవిశంకర్, కొంక్యాన వేణుగోపాల్, జేసీస్ శ్రీకాకుళం బ్రాంచి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జామి భీమశంకర్, జేసీఐ గ్రీన్సిటీ ప్రతినిధులు బెందాళం వరలక్ష్మీ, తమ్మినేని ఉషారాణి, గేదెల లక్ష్మీ, జి.తులసీబాయి, డి. కవిత, కె. సావిత్రమ్మ, సదాలక్ష్మీ, విజయలక్ష్మీ, వెంకటరమణమ్మ, కె.నరసింహమూర్తి, రాధాకృష్ణ, ప్రొఫెసర్ కామరాజు, పాండ్రంకి మురళీ, కుశరాజు, పొట్నూరు నాగేశ్వరరావు, బసవరాజు, సీనియర్ న్యాయవాదులు పైడి వేణుగోపాలం, డాక్టర్ ఎన్ని సూర్యారావు, కొంక్యాన సుభాష్, శ్రీసుమిత్రా కళాసమితి ప్రతినిధులు ప్రధాన విజయరాం, గుత్తు చిన్నారావు, మండవిల్లి రవి, శాలిహుండాం సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ, మూడు జిల్లాల నుంచి వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత ప్రముఖ నృత్యకారిణి సంధ్యాచందన భరతనాట్యం, ప్రముఖ మెజీషియన్ శ్రీనివాసరాజు ఇంద్రజాల ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకుంది.

## సాంకేతికతతో సమున్నత అభివృద్ధి

### కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు




**శ్రీకాకుళం, జనవరి11 (వార్త):** మారుతున్న కాలానికి అను గుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. విజయనగరం సెంచూరియన్ యూనివర్సిటీలో విద్యార్థులు స్థాపించిన 'సూపర్ బీ ఏరోనాటికల్' సంస్థను రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి శనివారం ప్రారంభించారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**మెళియాపుట్టి జనవరి 11 (వార్త):** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెళియాపుట్టి మండలంలో గల శేఖరాపురం గ్రామంలో మినీ గోకులం షెడ్లను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా అత్యధిక శాతం సబ్సిడీని కేంద్రప్రభుత్వం అందిస్తుందని దీంట్లో రైతు కూడా కొంత షేర్ ధనం వాటాతో షెడ్లను నిర్మాణం చేపట్టుకుని రైతులు ప్రయోజనం పొందవచ్చునన్నారు. తద్వారా పాడి పశువుల పెంపకం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# ఆకట్టుకున్న గణిత అవధానం



**సోంపేట, జనవరి 11 (వార్త):** ధారణ, ధార, సృజనల సమ్మేళనమే గణిత అవధానం అని గణిత అవధాని మడ్డు తిరుపతి రావు మాస్టర్ అన్నారు. శనివారం సోంపేట పట్టణంలోని టిడిఆర్ కోచింగ్ సెంటర్ ఆవరణలో డైరెక్టర్ తెల్లి ధర్మారావు అధ్యక్షతన జరిగిన 264వ గణిత దశావధానం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గణిత అవధాని మడ్డు తిరుపతి రావు గణితంలో వివిధ అంశాలైన ఘనమూలాలు, పంచమ మూలాలు, సమస్యా పూరణం, మనోసంకలనం, దత్తాంకం,దత్త భిన్నాంకం, వార గణన, వ్యస్తాంకం, 3ఐ3 గణిత చదరం, సరస ప్రసంగం మొదలగు వాటి పైన పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెప్పి అబ్బురపరిచారు. చివరలో అవధాని చేసిన ధారణ కార్యక్రమం అంటే మొదటి నుండి చివరి వరకు అడిగిన ప్రశ్న జవాబులు గుర్తు పెట్టుకొని, వరుసగా చెప్పడం అందరినీ ఆశ్చర్య పరచింది. డైరెక్టర్ తెల్లి ధర్మా రావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు గణితంలోని సమస్యలు సాధనలో వేగం, ఖచ్చితత్వం అభివృద్ధి చెందడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు లక్ష్మణ రావు మాస్టర్ మాట్లాడుతూ గణితంను సరియైన బోధన పద్ధతులు ఉపయోగించి సరియైన విధానంలో బోధిస్తే అన్ని సబ్జెక్టులు కంటే చాలా సులభంగా అర్థం అవుతుంది అన్నారు. ఈ సందర్భంగా అవధాని ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పావని,ధాత్రి,మైత్రి, మనీషా మొదలగు వారు పాల్గొని ఈ గణిత అవధానం ప్రోగ్రామ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు.



## క్రీడల్లో యువత రాణించాలి

**మెళియాపుట్టి జనవరి 11 (వార్త):** యువత తలచుకుంటే దేనినైనా సాధించగలరని తెలియజేస్తునే, యువత క్రీడల్లో సైతం మరింతగా రాణించాలని పరశురాంపురం సర్పంచ్ తెంబూరు ప్రసాదరావు అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా మెళియాపుట్టి మండలం, పరుశురాంపురం గ్రామంలో ప్రీమియర్ పి పి ఎల్ 5 లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను సంక్రాంతి సంబరాలలో భాగంగా శనివారం సర్పంచ్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో మొత్తంగా 18 టీంలు పాల్గొంటున్నాయని ఈ టోర్నమెంట్ ను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని, నేటికి గడిచిన ఐదు సంవత్సరాలు కాలంగా సంక్రాంతి పండగ సమయంలో క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్న మన తెలియజేశారు. గెలిచినవారికి బహుమతితో పాటు ప్రైజ్ మనీ అందించడం జరుగుతుందన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ తెంబురు ప్రసాద్ రావు, పి. రాజు, మోహనరావు, జె. కోటి, ఎల్. అరుణ్, బి. వసంత్, టీ. మన్మధ, ఎస్. విశ్వనాథ, ఎస్ కళ్యాణ్, క్రీడాకారులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంలో..

## ఆరోగ్యశ్రీకి తూట్లు

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**శ్రీకాకుళం టౌన్, జనవరి 11 (వార్త):** నాడు తన పాదయాత్రలో ఖరీదైన వైద్యం దొరక్క పేదలు పడుతున్న ఇబ్బందులు చూసి వైయస్ రాజశేఖర్ రెడ్డి తొలిసారి ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చారని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా జగన్మోహన్ రెడ్డి దీన్ని మరింత మెరుగుచేసి కొనసాగించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీకి తూట్లు పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 1059 ప్రొసీజర్స్ ఆరోగ్య శ్రీలో ఉండేదన్నారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెయ్యి రూపాయలు చికిత్స ఖర్చు దాటితే ఆరోగ్య శ్రీలోకి తీసుకువచ్చామని గుర్తు చేశారు. చికిత్స అనంతరం రోగులు కోలుకునే వరకూ ఆ కుటుంబం జీవన భృతి కోసం ఇబ్బంది పడకుండా వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా అందేదని తెలిపారు. వైద్యులు సూచించిన మేరకు నెలకు రూ.5 వేల వరకూ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన రోజే రోగుల ఖాతాల్లో జమ అయ్యేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ నిర్వాకం కారణంగా ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. సర్కారు ఆసుపత్రుల్లో మందుల కొరత వేధిస్తోందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందకుండా చేసేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పథకాన్ని యథాతథంగా కొనసాగేలా చూడాలని కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

**శ్రీకాకుళం టౌన్, జనవరి 11 (వార్త):** నగరంలోని గూనపాలెం చెరువుగట్టు 34 డివిజన్ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీవో శోభారాణి, సూపర్వైజర్ యోగేశ్వరి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు రత్నలక్ష్మి, జండాల వీధికి చెందిన వీ.జయలక్ష్మిలు చిన్నపిల్లలకి వివిధ వేషధారణ వేశారు. కార్యక్రమంలో వై.భారతి, ఎన్.జయమ్మ, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పీఎస్ఎం స్కూల్‌లో..

నేటి తరం యువతకు భారతీయ సనాతన సంస్కృతీ సంప్రదాయాలను.. తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని శ్రీకాకుళం నగరానికి చెందిన ఆదిత్యా వాకర్స్ క్లబ్ అండ్ జంబా డాన్స్ బృందం ప్రతినిధులు అన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలో పి ఎస్ ఎన్ స్కూల్ ఆవరణలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పండుగల ప్రాముఖ్యతను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆదిత్యా నడక సంఘం అధ్యక్షులు బత్తుల దేవీ ప్రసాద్, రజియా బేగం, ద్రాక్షాయని తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలు వినియోగించుకోవాలి

**శ్రీకాకుళం, జనవరి 11(వార్త):** పండగ సందర్భంగా ఎవరైనా తన స్వగ్రామానికి ప్రయాణం వెళ్తే వారి విలువైన బంగారు ఆభరణాలు, వస్తువులు లాకర్లో గాని లేదా తమ వెంట తీసుకుని వెళ్ళి భద్ర పరుచుకోవాలి. పోలీసు వారు ప్రజల కోరకు అందుబాటులోకి తీసుకువచ్చిన లాక్డ్ హౌస్ మోనిటర్ సిస్టం (ఎల్.హెచ్.ఎం.ఎస్) సేవలు సద్వినియోగం చేసుకోవాలి. సంక్రాంతికి సొంత ఊర్లకు వెళ్లేవారు సంబంధిత పోలీసులకు వివరాలు తెలిపితే భద్రత పెంచుతాం. చిన్నపిల్లలు వాహనాలను నడిపించు వారి తల్లిదండ్రులు అలాగే మద్యం సేవించి వాహనాలను నడిపిన యెడల అటువంటి వారిపై తగు చర్యలు తీసుకోనబడును. సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులకు ఆనందగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

# బ్రిటీష్ వ్యతిరేక ఉద్యమంలో ఓబన్నది కీలక పాత్ర

**-కలెక్టర్ స్వప్నిల్ దినకర్**

**శ్రీకాకుళం, జనవరి 11(వార్త):** బ్రిటీష్ పాలన వ్యతిరేక ఉద్యమంలో వడ్డే ఓబన్న కీలక పాత్ర పోషించారని కలెక్టర్ స్వప్నిల్‌దినకర్ అన్నారు. శనివారం ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓబన్న బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా 1845లో సుమారు 9వేల మంది సైనికులతో పోరాటం చేశారన్నారు. వీరి జీవిత చరిత్ర భావితరాల వారికి మార్గదర్శకం కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వెనుకబడిన సంక్షేమ తరగతుల అధికారిణి బి.అనురాధ, కలెక్టరెట్ ఏవో సూర్యనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుత్తు చిన్నరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**జిల్లా పోలీసు కార్యాలయంలో ..**

వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ(అడ్మిన్) కేవీ రమణ.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ఓబన్న సామాన్యుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమం లో ఎస్బీ సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు, డీసీఆర్బీ సీఐ శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి

**నరసన్నపేట, జనవరి 11(వార్త):** ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించి వెనుకబడిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.లెనిన్‌బాబు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను నరసన్నపేట పద్మావతి జూనియర్ కళాశాలలో శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యమైన నేపథ్యంలో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించడం ద్వారా వెనుకబడిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. నిరుద్యోగం పెంచడంలో మోదీ ప్రభుత్వం రికార్డు సాధిస్తోందని ఎద్దేవాచేశారు. మెగా డీఎస్సీ కేవలం సంతకాలకే పరిమితమైందని నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేస్తారని నిలదీశారు. నిరుద్యోగ భృతి నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేసి అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో 26 జిల్లాల నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నామని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యుగంధర్ తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, నరసన్నపేట ఏఐవైఎఫ్ నాయకులు సాంబ శివరాజు, అరవింద్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.




# క్రీడాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

**-ఎమ్మెల్యే గౌతు శిరీష**

**-రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు ప్రారంభం**

**పలాస, జనవరి 11 (వార్త):** కూటమి ప్రభుత్వం క్రీడాభివృద్ధిపై దృష్టి సారిస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ జూనియర్ బాల, బాలికల క్రీడా పోటీలను శనివారం ఆమె పలాసలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉపయోగించుకొని క్రీడల్లో ఉన్నత శిఖరాలను విద్యార్థులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు మాట్లాడుతూ ఈ ప్రాంతం క్రీడలకు పుట్టినిల్లన్నారు. కార్యక్రమంలో జాతీయ టెన్నికాయిట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.తవిటయ్య, బడ్డ నాగరాజు, డాక్టర్ మల్లేశ్వరరావు, మజ్జి పున్నయ్య, పీరుకట్ల విటల్, జోగ త్రివేణి మల్లేష్, కొరికాన శంకరరావు, కె.తారక్, రవిశంకర్ గుప్తా, ఎంఈవో సీహెచ్ శ్రీనివాసరావు, కె.సత్యనారాయణ, ఎస్వీ జోగారావు, రాష్ట్ర అథ్లెటిక్ టెక్నికల్ కమిటీ చైర్మన్ కె.హరిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు సీహెచ్ పద్మలోచన, కె.పద్మనాభరెడ్డి, ఎస్.రామారావు, పి.గజేంద్రరావు, ఎస్.చంద్రశేఖర్, మున్నా, సీనియర్ క్రీడాకారులు తిరుమలరావు, సప్ప చిరంజీవి, దామోదర్, దిలీప్, పీడీ రాజు, చిన్నా పాల్గొన్నారు.






# సంప్రదాయ కళలను పరిరక్షించాలి

**పలాస, జనవరి 11 (వార్త):** సంప్రదాయ కళలను పరిరక్షించి, భవిష్యత్ తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విశ్రాంత ప్రిన్సిపాల్ మజ్జి పున్నయ్య, కళింగసీమ సాహిత్యం అధ్యక్షుడు సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. పలాస మండలం రంగోయి గ్రామంలో గిడుగు రామమూర్తి తెలుగు భాష, జానపద కళాపీఠం 21వ వార్షిక జానపద కళాజాతర సంబరాల కార్యక్రం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా ఈ సంబరాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. వివిధ కళారంగాల్లో నిష్ణాతులు ఈ సంబరాల్లో పాల్గొని ప్రదర్శించడం అనందనాయకమన్నారు. అనంతరం వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు పాటలను ప్రదర్శించారు. కోట రమణమ్మ, తపాల మహాలక్ష్మి ఉడుపుల దమ్మ, ఒడిశా జంగాలపాడు పాటలు, సింహ అవ్వన్నదో పాటలు బేగుల పాడు తప్పటగుళ్ల బృందం తమ ప్రద ర్శనలను ఇచ్చారు. గేదెల భీముడు ఎడుకుల పాటలు, అనంతపురం జిల్లా వెంకటరమణ ఆధ్వర్యంలో జానపద పాటలు, కూడి నాట్యం, కోలాటాలు, ప్రదర్శించారు. తిరుపతిరావు గణితా వధాను దేవడిపాటలు, మ్యాజిక్ అద్యం తం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన కళాకా రులు, రంగోయి గ్రామస్తులు పాల్గొన్నారు.






## గోకులాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కూన

**సరుబుజ్జిలి, జనవరి 11(వార్త):** పల్లె పండుగ పనుల్లో భాగంగా సరుబుజ్జిలి మండలం నందికొండ గ్రామంలో పశువులు గోశాలలను ఆమదాలవలస శాసన సభ్యుడు కూన రవికుమార్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శివ్వాల సూర్యం, మండల అధ్యక్షుడు అంబాల రాంబాబు, నందివాడ గోవిందరావు, ఎండ రామారావు, వెటర్నరీ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా కార్యదర్శిగా సూర్యారావు



**మందస, జనవరి 11(వార్త):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా మందస మండలంలోని బెల్లుపటియా గ్రామానికి చెందిన అగ్గున్న సూర్యారావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. పార్టీలో సీనియర్ నాయకుడైన సూర్యారావుకు అంకితభావం కలిగిన నాయకునిగా గుర్తింపు ఉంది. కృషి, పట్టుదలతో పని చేసే సూర్యారావు సేవలను గుర్తించిన పార్టీ పదవిని కట్టబెట్టింది. వైకాపా సీనియర్ నాయకుడైన సూర్యారావు ఇప్పటికే పార్టీ మండల అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నారు. మందస పీఏసీఎస్ ఛైర్మన్ గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సూర్యారావును కలిసి, అభినందనలు తెలిపారు.

## నేడు మందసలో వివేకానంద విగ్రహావిష్కరణ

**మందస, జనవరి 11(వార్త):** మందసలో ఆదివారం స్వామి వివేకానంద విగ్రహం ఆవిష్కరిస్తామని నిర్వాహకులు తెలిపారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు పొందూరు కేశవరావు సమకూర్చిన విగ్రహాన్ని శాసనాం వీధి జంక్షన్లో ఎమ్మెల్యే శిరీష ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



**మందస, జనవరి 11(వార్త):** మూలిపాడులో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు ఆధ్వర్యంలో నౌపడకు చెందిన శ్రీసత్యసాయిబాబా ట్రస్ట్ ప్రతినిథులు దుప్పట్లను అందజేశారు. సుమారు 100 మందికి దుప్పట్లు, నగదు పంపిణీ చేశారు. గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## గ్రామ సేవలో యువత

**జి.సిగడాం, జనవరి 11(వార్త):** జి సిగడాం మండలం ఆబోతుల పేట గ్రామ కాలువలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది. దీంతో దోమల బెడద ఎక్కువైంది. దుర్గంధంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పై వెళ్లాల్సి వస్తే ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాలువల లోని మురికి పూడికతీత పనులు చేపట్టకపోవడం తో ఎక్కడ చెత్త అక్కడ ఆగిపోయి నీరు కదలని పరిస్థితి ఏర్పడింది. అధికారులు పట్టించుకోకపోవడం తో గ్రామ యువతే స్వయంగా కాలువలలోని పూడికలను తొలగించి శుభ్రపరిచారు. గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి ఉంటే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని అధికారులు పట్టించుకోవాలి అని యువకులు కోరారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546